సీబీఐటీలో యోగా శిక్షణ



మణికొండ: గండిపేటలోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఇంట్రడక్షన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం యోగా శిక్షణ ఇచ్చారు. ప్రణవ అథ యోగ స్థాపకుడు సీహెచ్ వీరన్న ఆధ్వర్యంలో వారికి యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగాతో శారీరకంగా, మానసికంగా అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. దినచర్యలో యోగాను భాగంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహ శిక్షకుడు సంజయ్, కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జి డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ రాజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి శంషాబాద్ నేతల శుభాకాంక్షలు



పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలుపుతున్నపట్టణ కాంగ్రెస్ సంజయ్ యాదవ్ తదితరులు

శంషాబాద్: తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్‌కుమార్ గౌడ్‌ను శంషాబాద్ కాంగ్రెస్ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, డీసీసీ కార్యదర్శి బొబ్బిలి కిష్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్, కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ నేతలు తాజుద్దీన్, శ్రీకాంత్‌రెడ్డి, శివముదిరాజ్, లింగం యాదవ్, నీరటి నరసింహా, పత్తి నర్సింగ్, శేఖర్ గుప్తా తదితరులున్నారు.

కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



బృంధావన్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సోమవారం బృంధావన్ కాలనీ, బాలాజీ నగర్ కాలనీలలో అధికారులతో కలిసి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలనీల్లోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా మారాయని వెంటనే మరమ్మతులు చేయించాలని తోకల శ్రీనివాస్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వెనువెంటనే సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్ఇన్‌స్పెక్టర్ రాహుల్, జలమండలి మేనేజర్ సాధిక్ కాలనీ వాసులు హన్మంత్ రెడ్డి, మాలతి, అరుణ్‌రాజు, సందీప్, లాలూ, లావణ్య, భాగ్య, శారద, సునీత తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి



సమీక్షలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్లు

మణికొండ: మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కమిషనర్ ప్రదీప్‌కుమార్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెక్నాంపూర్ చిన్నచెరువు, మణికొండ ఎల్లమ్మ చెరువుల వద్ద నిమజ్జనానికి అవసరమైన క్రేన్‌లు, వీధి దీపాలు, తాగునీరు తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువుల వద్ద వినాయక నిమజ్జనానికి పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు. వినాయక నిమజ్జనానికి తరలివచ్చే విగ్రహాల దారిలో రోడ్లపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ దివ్యజ్యోతి, ఏఈ సంజయ్, మేనేజర్ శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బండారి నరసింహ సంతాప సభ



సంతాప సభలో పాల్గొన్న నాయకులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యుడు బండారి నరసింహ సంతాప సభను సోమవారం బుద్వేల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమరయ్య, రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు బాబురావు, ప్రధాన కార్యదర్శి సందీప్‌తో పాటు కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

సవాళ్లను పరిష్కరించడమే లక్ష్యంగా..

రాయదుర్గం: ప్రపంచవ్యాప్తంగా 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' ఆధారిత సవాళ్లను పరిష్కరించడమే లక్ష్యంగా ఐఐఎం కలకత్తా, గచ్చిబౌలిలోని టాలెంట్‌స్ప్రింట్ సంయుక్తంగా కొత్త కోర్సుకు శ్రీకారం చుట్టారు. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ లీడర్స్' పేరిట ఈ కొత్త కోర్సును సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఐఎం కలకత్తా డైరెక్టర్ సాయిబల్ ఛటోపాధ్యాయ, మార్కెటింగ్ గ్రూప్‌నకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ శరవణ జైకుమార్, మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌కు చెందిన ప్రొఫెసర్ దేబాషిస్‌సాహు, టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈఓ, ఎండీ డాక్టర్ శంతనుపాల్ పాల్గొన్నారు.

కాళోజీకి ఘన నివాళి



నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్లు



కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల్లో అధికారులు, సిబ్బంది

మణికొండ: ప్రజాకవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కాళోజీ తెలంగాణ ప్రజానీకాన్ని తన రచనలతో ఎంతో చైతన్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, డీఈ దివ్యజ్యోతి, మేనేజర్ శ్రీధర్, ఏఈ సంజయ్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, నాయకులు ముత్యాలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ రఘురామిరెడ్డి, ప్రొఫెసర్స్ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. తెలుగు భాష కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వినాయకుడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్





భక్తులకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

రాజేంద్రనగర్: బుద్వేల్ బన్సీలాల్‌నగర్‌లోని శ్రీ శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రోతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు, శ్రీనివాస సేవా సమితి కమిటీ సభ్యులు వెంకటేష్, సాయి కిరణ్, ఉదయ్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్పొరేటర్లపై చిన్న చూపు



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రారంభించిన పనుల వద్ద నిరసనలు తెలుపుతున్న కార్పొరేటర్లు

బండ్లగూడ: బీఆర్‌ఎస్ కార్పొరేటర్లపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు చిన్న చూపు చూస్తున్నారని మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ మాలతీనాగరాజు, రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు రావుకోళ్ల నాగరాజులు పేర్కొన్నారు. సోమవారం తమ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శంకుస్థాపన చేయాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో 10.30కు ప్రారంభోత్సవానికి హాజరుకావాలని తెలిపి వారు అంతకంటే ముందే పనులను ప్రారంభించి వెళ్లిపోయారన్నారు. దీంతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రారంభించిన పనుల వద్ద వారు బైటాయించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో బాబుల్‌రెడ్డినగర్ బస్తీ నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి: బాబుల్‌రెడ్డినగర్ నుంచి మాజీ కౌన్సిలర్ వెంకటేష్, సోమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి పోయిందని అన్నారు. బీఆర్‌ఎస్ సీనియర్ యువ నాయకుడు కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హత వేటుకు గురికావడం తథ్యమని అన్నారు. ఆయా నియోజకవర్గాలలో బీఆర్‌ఎస్ జెండా ఎగురువేయడం కాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా యువ నాయకుడు కార్తిక్‌రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పోటీ చేస్తే భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాము యాదవ్, రఘు యాదవ్, రాజేష్, కార్తిక్ ముదిరాజ్, సందీప్ గుప్తా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనాలు ప్రారంభం

రాయదుర్గం: గణనాథుల నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. మల్కంచెరువు వద్ద నిర్మించిన కోనేరులో సోమవారం పలు విగ్రహాలను నిమజ్జనం చేశారు. పెద్ద విగ్రహాలను క్రేన్ ద్వారా నిమజ్జనం చేస్తుండగా చిన్నవాటిని కొలనులో నిమజ్జనం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్‌ఎంసీ, పోలీసులు, అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

కొనసాగుతున్న పూజలు



కోకాపేట ఫ్రెండ్స్ అసోసియేషన్ వినాయకునికి పూజలు



మణికొండ పోచమ్మ కాలనీ వినాయకుని పూజలో వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లు, నాయకులు



కోకాపేట లాంజ్ అపార్ట్‌మెంట్స్‌లో గణపతి వద్ద నృత్య ప్రదర్శన ఇచ్చిన బాలికలు



నార్సింగిలో గణేష్‌కు పూజలు చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్ తదితరులు

మణికొండ: వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 3వ రోజు సోమవారం పూజలు ఘనంగా కొనసాగాయి. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలోని అపార్ట్‌మెంట్‌లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, దేవాలయాల్లో ఏర్పాటు చేసిన వినాయకుల వద్ద భక్తులు సామూహికంగా పూజలు చేస్తున్నారు. ఆయా వినాయకుల వద్ద బాలబాలికలు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ సత్తా చాటుతున్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందిస్తున్నారు. పూజా కార్యక్రమాలలో కౌన్సిలర్‌లు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. గృహాలు, చిన్న అపార్ట్‌మెంట్‌లలో పెట్టిన వినాయకులకు మూడు రోజులు పూజలు పూర్తి కావటంతో నిమజ్జనానికి తరలిస్తున్నారు.



మణికొండలో వినాయకుని పూజలో పాల్గొన్న ప్రజలు



అలకాపూర్ టౌన్‌షిప్ గణేష్ పూజలో పాల్గొన్న బాలబాలికలు



పుప్పాలగూడలో గణపతి పూజల్లో పాల్గొన్న స్థానికులు

గణపయ్యకు ఘనంగా పూజలు

శంషాబాద్: పట్టణంలో గణనాథుడు ఘనంగా పూజలందుకుంటున్నాడు. ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుడి పూజలు వైభవంగా జరుగుతున్నాయి. మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి చైర్‌పర్సన్ సుష్మ సోమవారం పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ రేఖగుప్తా తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

వివేకానంద కాలనీలో..

హిందు వికాస్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వివేకానంద కాలనీలో భారీ మట్టి వినాయకుడికి వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. సంస్థ అధ్యక్షుడు దేవిరెడ్డి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు.



మున్సిపాలిటీ కార్యాలయంలో పూజలు చేసిన చైర్‌పర్సన్ సుష్మ తదితరులు



వివేకానంద కాలనీలో మట్టివినాయకుడికి పూజలు నిర్వహించిన మహిళలు



రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గణేష్ పూజల్లో భక్తులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తదితరులు

బండ్లగూడ: కార్పొరేషన్ పరిధిలోని 1,2,5,13,14,15,16 డివిజన్‌లలో వివిధ అభివృద్ధి పనులకు గాను సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ. 1.87 కోట్ల అభివృద్ధి పనులకు మేయర్ లతాప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను తీర్చడమే తమ ముఖ్య లక్ష్యమన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అలాగే పొంగిపోర్లుతున్న డ్రైనేజీలకు శాశ్వత పరిష్కారం కోసం నూతన పైపులైన్‌లను వేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులకు ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్‌చంద్ర, పీఏసీఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, తలారి చంద్రశేఖర్, పద్మావతి పాండు, ఆసియాఖాజా, నాయకులు సురేష్‌గౌడ్, సుమన్‌గౌడ్, మున్సిపల్ సిబ్బంది, అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పెద్ద చెరువును కబ్జా నుంచి కాపాడాలి

రాజేంద్రనగర్: ప్రేమావతిపేట్ పెద్ద చెరువును కబ్జా నుంచి కాపాడాలని ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రేమావతి పేట్ వద్ద చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్‌ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకురావడం జరిగిందని, అప్పుడున్న అధికారులు ఈ చెరువును ఎక్కడా కూడా ధరణిలో కనిపించకుండా చేయడం జరిగిందన్నారు. పెద్ద చెరువు సర్వే నంబర్‌లు 81,82,83,84,85,87,88,89,90,239 మొత్తం ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయన్నారు. చెరువుకు అనుకొని ఉన్న సర్వే నంబర్స్ 41,42,43,44,65,78,86,91,330లలో 30 మీటర్ల వరకు బఫర్ జోన్‌లోకి వస్తుందన్నారు. హైడ్రా, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మాత్రం ఈ చెరువును పట్టించుకోవడం లేదన్నారు. పక్కనే ఉన్న పెద్ద అపార్ట్‌మెంట్‌లు, కొత్తగా ఒక బడా సంస్థ నిర్మాణాలు నిర్వహిస్తున్నారన్నారు. 2021లో అప్పచెరువు తెగి నీళ్లన్నీ ఈ చెరువులోకి వచ్చాయన్నారు. అప్పుడు నిండుకుండలాగా ఉన్న ఈ చెరువును మట్టి పోసి పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లు కట్టడానికి నిర్మాణం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ చెరువును సర్వే చేసి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను గుర్తించాలన్నారు. బఫర్ జోన్‌లో కంటే భవనాలను ఆపాలని అధికారులను కోరారు.

నిరుద్యోగానికి కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలే



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

రాజేంద్రనగర్: ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా సమితి సమావేశాన్ని సోమవారం రాజేంద్రనగర్‌లోని దేవ్‌రాజ్ భవన్‌లో మధు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగం పెను భూతంలా మారిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన గత పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలు మూసివేతకు గురయ్యాయని ఆరోపించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యువత పట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తూ కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం పెరగడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని, రంగారెడ్డి జిల్లాల్లో ఉన్న బహుళ జాతీయ కంపెనీల్లో స్థానిక యువతకు 50 శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు పానుగంటి పర్వతాలు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మధు, శివ కుమార్ గౌడ్, కార్య నిర్వాహక కార్యదర్శి కిషోర్, కౌన్సిల్ సభ్యులు నాగరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'రవీంద్రభారతి'లో ఉత్సాహంగా గ్రాండ్ పేరెంట్స్ డే



రవీంద్రభారతి పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ సందడి

శంషాబాద్: పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో సోమవారం గ్రాండ్ పేరెంట్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తాత, అమ్మమ్మ, నానమ్మలు హాజరవ్వగా, వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి ఆహ్వానం పలికారు. తాతలు, అమ్మమ్మ, నానమ్మలు చెప్పే మంచి మాటలు, కథలు విద్యార్థుల జీవితాల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు బాటలు వేస్తాయని ప్రిన్సిపాల్ వసంత అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్‌లు

రాజేంద్రనగర్: అత్తాపూర్ బ్రాంచ్ రవీంద్రభారతి పాఠశాలలో సోమవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమానికి విద్యార్థినీ, విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్‌లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీన్ ప్రియా మనీష్ మాట్లాడుతూ.. గ్రాండ్ పేరెంట్స్ ప్రాముఖ్యత, ప్రభావం పిల్లలపైన ఎక్కువగా ఉంటుందని అన్నారు. కుటుంబ విలువలు, నైతిక బాధ్యతలు కుటుంబ వాతావరణంపై ఆధారపడి ఉంటుందని, అందరూ ఆ బాధ్యతను తీసుకోవాలని కోరారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రాండ్ పేరెంట్స్ పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధ, డీఐ మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టా భూమికి డబుల్ రిజిస్ట్రేషన్.. అడ్వకేట్‌కు రిమాండ్

శంషాబాద్ రూరల్: పట్టా భూమిని రెండోసారి రిజిస్ట్రేషన్ చేసిన అడ్వకేట్ కటకటాల్లోకి వెళ్లాడు. గతంలో కూడా ఇతనిపై భూతగాదా కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దషాపూర్ వాసి జిల్లా రమేష్ నగరంలోని సరూర్‌నగర్ ఉంటూ అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇతనికి స్వగ్రామంలో సర్వే నంబరు 173/ఊ/1లో ఒక ఎకరా 14 గంటల భూమి ఉంది. ఈ భూమిని 2017లో ఓ వ్యక్తికి అమ్మి అతనికి స్వాధీనం చేశాడు. సదరు కొనుగోలుదారుడు ఈ భూమి మ్యూటేషన్ కోసం రెవెన్యూ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోగా పెండింగ్ ఉన్నట్లు కనపడింది. ఈ క్రమంలో ధరణిలో ఈ భూమి రికార్డు రమేష్ పేరుపై నమోదై ఉంది. ఈ అవకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్న రమేష్ తన పేరుతో పట్టా పాసు పుస్తకం తీసుకున్నాడు. అనంతరం భూమిని మరో వ్యక్తికి అమ్మేశాడు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని అతన్ని అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించారు. ఇతనిపై గతంలో కూడా భూతగాదా కేసులు ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఎవరైనా భూలావాదేవీలు, ప్లాట్లు కొనుగోలు చేసేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలను సరి చూసుకోవాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు.

సామ యాదవరెడ్డి 47వ వర్ధంతి



47వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

రాజేంద్రనగర్: ఉప్పర్‌పల్లి చౌరస్తాలో సోమవారం తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు సామ యాదవరెడ్డి 47వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి కుమారుడు, సంఘ సేవకుడు సామ నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకలకు అన్ని పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు, యాదవరెడ్డి అభిమానులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తొలిదశ ఉద్యమంలో యాదవరెడ్డి పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు సామ భూపాల్‌రెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.